ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

కల్లూరు మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 177 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 23 జూన్ 2026

## కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌తో
# సిఎం భేటీ

- కిషన్ రెడ్డితో కలిసి వెళ్లిన రేవంత్
- మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ



**న్యూఢిల్లీ,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై వారు చర్చించారు. ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం. మిగతా2లో...



## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

రైతుల ప్రయోజనాలు కాపాడి తీరుతాం
నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ హక్కుల పరిరక్షణెళి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని మిగతా2లో...



## లక్నోలో భారీ అగ్నిప్రమాదం

- కోచింగ్ సెంటర్‌లో మంటలు..14మంది దుర్మరణం
- తక్షణమే చర్యలకు దిగిన యూపి సిఎం యోగి
- ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి



**లక్నో,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా మిగతా2లో...

## ఇందిరమ్మ రాజ్యాం..
## ఇంటింటా సంక్షోభం

- ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు




## ఓట్, సీట్ చోరీలో
# బిజెపి నిమగ్నం

సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం
ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం
బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హనుమకొండ,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ మిగతా2లో...





## సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

- జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు
- ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి మిగతా2లో...

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు
# పూర్తి సహకారం

● దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి ● కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ ● రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయి ంపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తా మని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన మిగతా2లో...

## ఎపిలో పలు జిల్లాలకు
# వర్ష హెచ్చరిక

- అప్రమత్తం చేసిన విపత్తు నిర్వహణ శాఖ



**అమరావతి,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం మిగతా2లో...

## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

రాయదుర్గం భూమల వేలంపై హరీష్ రావు ఫైర్




**మహబూబ్‌నగర్,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే... మిగతా2లో...

## వర్షాకాలంలో
## ప్రజల భద్రతే ప్రాధాన్యం

● ఆర్ అండ్ బి అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలి ● వరదల సమయంలో తక్షణ స్పందన కోసం సిద్ధం ● వరద ప్రాంతాల్లో అధికారులు పూర్తి అప్రమత్తత ● అత్యవసర పరిస్థితుల కోసం యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేయాలి ● రెడ్ అలర్ట్ సమయంలో 24 గంటల పాటు క్షేత్రస్థాయిలో ఉండాలి ● నష్టం జరిగిన 24 గంటల్లోపు పూర్తి నివేదికలు సమర్పించాలి ● రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



# లక్నోలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. లఖ్‌నవూ కోచింగ్ సెంటర్ అగ్నిప్రమాద స్థలాన్ని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. అగ్నిప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో కొంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి నివేదిక అందించాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ), అదనపు ప్రధాన కార్యదర్శి (హోం)లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ రాజ్యాం..ఇంటింటా సంక్షోభం

**హనుమకొండ,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):**బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు.

'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్ధాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. తంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రిగారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

# వర్షాకాలంలో ప్రజల భద్రతే ప్రాధాన్యం

**హైదరాబాద్,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి రవాణా వ్యవస్థను నిరంతరం కొనసాగించడంతో పాటు, వరదల వల్ల రహదారులు, వంతెనలు, కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలకు కలిగే నష్టాన్ని తగ్గించేందుకు సమీక్ష నిర్వహించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు..రాష్ట్ర రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇదివరకే తాను సమీక్షించిన అంశాల మేరకు ఆర్/బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల ఆర్ అండ్ బి అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని మంత్రి సూచించారు. జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాకాలం ముగిసే వరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్ వరకు అన్ని స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్యవసర పరిస్థితులను.. ఎదుర్కొనేందుకు జేసీబీలు, ఎక్స్కవేటర్లు, టిప్పర్లు, డీ-వాటరింగ్ పంపులు, ఇసుక సంచులు, కంకర, తారు, ఆర్‌సీసీ సామగ్రి, హెచ్‌డీపీఈ పైపులు తదితర అవసరమైన పరికరాలు, సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, ముంపు ప్రమాదం ఉన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, కట్టల బలహీన ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రతి ప్రమాదకర ప్రాంతానికి ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ), తెలంగాణ డిజాస్టర్ ప్రివెన్షన్ అండ్ సేఫ్టీ పోర్టల్, తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,పోలీస్,రెవెన్యూ, ఇరిగేషన్,విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని, వరద నీరు తగ్గిన వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నష్టం జరిగిన 24 గంటల్లోపు ఫోటోలు, జీపీఎస్ వివరాలతో నష్టం అంచనా నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఇంజినీర్లకు అప్పగించిన అధికారాల మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

వరదల కారణంగా చేపట్టే పునరుద్ధరణ పనుల వ్యయాన్ని ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఎంఎఫ్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని పేర్కొన్నారు.వర్షపాతం తీవ్రతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్,ఎల్లో,ఆరెంజ్, రెడ్ కలర్-కోడ్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థను అమలు చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

# ఎపిలో పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలకు సంస్థ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొంది. రాయలసీమల్లో అనేకచోట్ల వర్షాలు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 నాటికి రుతుపవనాల పురోగతి ఉంటుందని అంచనా వాతావరణ శాఖ వేసింది. మరోవైపు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగుపాటు ముప్పు ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్స్, బహిరంగ ప్రదేశాల్లో నిలబడవద్దని హెచ్చరించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు.

# ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్ని అయినా తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. తెలంగాణ రైతుల హక్కులు, సాగునీటి భద్రత కోసం ప్రభుత్వం అన్ని వేదికలపై పోరాడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిండని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిన్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్ని తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

## - భార్యాభర్తలతో పాటు, మరో ఇద్దరి మృతదేహాలుగా గుర్తింపు

**నల్లగొండ,జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):**

నల్లగొండ పట్టణంలోని తెలంగాణ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల్లో భార్యాభర్తలు సుల్తాన్, హసీనా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మరో ఇద్దరి వివరాలు ఇంకా తెలియరాలేదు. నల్లగొండ ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా, హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో నలుగురు మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆధారాలను సేకరిస్తున్న పోలీసులు, మృతుల బంధువులు, స్థానికులను విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నమ్మితే నట్టేట ముంచాడు?.. పెరుమండ్ల రాజుపై పలువురి ఆరోపణలు

**పెయింటింగ్ కాంట్రాక్టు చేస్తానని అడ్వాన్స్ వసూల్**

**నమ్మబలికి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి జంప్**

**చింతలగూడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు బాధితుల న్యాయం చేయాలి**



**సికింద్రాబాద్ జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** సికింద్రాబాద్ సీతాఫల్మండి ప్రాంతంలో పెయింటింగ్ పనులు చేపడతానని చెప్పి పలువురు ఇంటి యజమానుల వద్ద నుంచి భారీ మొత్తంలో అడ్వాన్సులు తీసుకున్న వ్యక్తిపై బాధితులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, పెరుమండ్ల రాజు అనే వ్యక్తి పెయింటింగ్ కాంట్రాక్టర్గా పరిచయం చేసుకుని వివిధ భవనాలు, బిల్డర్ లతో పెయింటింగ్ పనులు చేపడతానని నమ్మబలికాడు. పనులు ప్రారంభిస్తానని చెప్పి ముందస్తుగా పెద్ద మొత్తంలో నగదు తీసుకున్న అనంతరం, కొంతకాలం తర్వాత పనులను నిలిపివేసి అందుబాటులో లేకుండా పోయాడని బాధితులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఆయన స్పందించడం లేదని, ఫోన్లు కూడా లిఫ్ట్ చేయడం లేదని వారు వాపోతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైనట్లు బాధితులు చెబుతున్నారు. అయినప్పటికీ తమకు న్యాయం జరగలేదని, తమ కష్టార్జిత ధనం తిరిగి పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనల నేపథ్యంలో ప్రజలు ఏదైనా కాంట్రాక్ట్ పనులు అప్పగించే ముందు సంబంధిత వ్యక్తుల గత చరిత్ర, విశ్వసనీయత, ఒప్పంద పత్రాలు మరియు చెల్లింపుల వివరాలను పూర్తిగా పరిశీలించాలని బాధితులు సూచిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు, బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

# ఆర్టీసీ డ్రైవర్ సమయస్ఫూర్తితో స్పందించడంతో నలబై మంది ప్రాణాలు దక్కాయి

**బస్సులు బయలుదేరే ముందు పూర్తి ఫిట్ నేస్ తనిఖీ చేసే పంపాలి.**

**ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన బోయిని ప్రశాంత్ కు సన్మానం.**

**-గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా బాధ్యుడు తెలంగాణ రక్షణ సేన, కరీంనగర్**



**కరీంనగర్ జిల్లా జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా అల్గనూర్ వద్ద నిన్న బస్సు దగ్ధం జరిగిన ప్రమాదంలో 40 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడి ధైర్య సహాసాన్ని చూపిన కరీంనగర్ ఆర్టీసి 2 డిపోకు చెందిన బస్సు డ్రైవర్ బోయిని ప్రశాంత్ ను తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందించాడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ టు డిపోకు చెందిన ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు పూర్తిగా దగ్ధం అవుతున్న సందర్భంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సు డ్రైవర్ బోయిని ప్రశాంత్ ప్రయాణికుల ప్రాణాలను కాపాడడంలో వారు వ్యవహరించిన తీరు అభినందనీయం సమయానికి వారు బస్సును ఆపి ప్రయాణికులు అందరిని కిందికి దించడంతో దాదాపు 40 మంది ప్రాణాలను కాపాడినడని అందుకే తెలంగాణ రక్షణ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్ బోయిని ప్రశాంత్ అభినందిస్తూ సన్మానించడం జరిగింది. వారు సమయస్ఫూర్తితో స్పందించడం వల్లే ఈరోజు ఇంతమంది ప్రాణాలను కాపాడుకోగలిగినామని ప్రభుత్వం కూడా మన ఆర్టీసీ బస్సులు బయలుదేరే ముందు అన్ని విధాల తనిఖీలు చేసిన తరువాతనే బయటికు పంపాలని బస్సు కాలిపోవడానికి కారణాలను కూడా వెతికి ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏ విధమైన కారణాలు ఉన్నాయో ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి ఇటువంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరగకుండా చూడాలని ఆర్టీసీ బస్సుల ప్రమాదాలను నివారించాలని ఈ ప్రభుత్వాన్ని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదివాసి విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, జంగ అపర్ణ సాగర్, బాసావేణి రజేందర్, నూతి చరణ్, యండి హుస్సేన్, గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన**

**- చింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





**ఖమ్మం ప్రతినిధి, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జగనాధపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే సందర్భంగా చిన్నారులకు బట్టలు పండ్లు పంపిణీ చేసిన తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ వ్యాసభట్టు శ్రీవాణి





**హైదరాబాద్ జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫాదర్స్ డే సందర్భంగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం చైర్ పర్సన్ వ్యాసభట్టు శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో చిన్నారులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండ్రి కుటుంబానికి వెన్నుముక లాంటి వారని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజంలోని నిరుపేద చిన్నారులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొని చిన్నారులతో ఆప్యాయంగా గడిపారు. పిల్లలకు నూతన వస్త్రాలు పండ్లు అందజేసి వారి ముఖంలో చిరునవ్వులు నింపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, అవసరమైన వారికి చేయూతను అందించాలని ఈ సందర్భంగా శ్రీవాణి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రజావాణితో పారదర్శక పరిపాలన: సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**




**కల్లూరు, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి వేగవంతమైన పరిష్కారం అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షత వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర సమస్యలపై తమ అర్జీలను సమర్పించారు. ప్రతి అర్జీదారుని సమస్యను సబ్ కలెక్టర్ ఓర్పుతో ఆలకించి, సంబంధిత శాఖ అధికారులతో వెంటనే చర్చించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకెళ్లడం, సమస్యలను సకాలంలో పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే సమర్థవంతమైన వేదికగా మారిందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

**- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కీలక తీర్మానాలు**



**కల్లూరు, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ అధ్యక్షత వహించగా మున్సిపల్ కమిషనర్ జి సాయి కృష్ణ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా పట్టణ పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడం, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, రోడ్ల మరమ్మతులు, కొత్త రహదారుల నిర్మాణం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ కల్లూరు పట్టణ అభివృద్ధి కోసం కౌన్సిల్ సభ్యులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ జి సాయి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# వ్యక్తిగత ఆరోపణలు మానుకుని హామీల అమలుపై దృష్టి పెట్టాలి

**టిఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్చార్జి లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు**




**హనుమకొండ, జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** టీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలను వెంటనే మానుకొని, ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై సమాధానం చెప్పాల్సిన కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలు, రాజకీయ దుష్ప్రచారాలకు పాల్పడడం సరికాదని టీఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్చార్జి లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కాంగ్రెస్ నేతలపై ధ్వజమెత్తారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ చేపట్టిన ధర్నాలు, జెండా గద్దెల నిర్మాణం వంటి అంశాలపై స్పందిస్తున్న టీఆర్ఎస్ నాయకత్వంపై కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైంది కాదన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు బదులుగా ప్రజా సమస్యలు, ప్రభుత్వ పనితీరు, హామీల అమలుపై చర్చ జరగాలని సూచించారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ప్రజాప్రతినిధులు తమ హోదాకు తగిన విధంగా వ్యవహరించాలని, అనుచిత వ్యాఖ్యలను నివారించాలని హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం విమర్శలను పక్కదారి పట్టించేందుకు వ్యక్తిగత ఆరోపణలకు దిగుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు వాటిలో చాలా వరకు అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం తమ బాధ్యత అని, ప్రజా ప్రయోజనాల కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వరద ముప్పు ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కీలక నగరంగా ఉన్న వరంగల్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. **వరంగల్ అభివృద్ధి ఎక్కడ?: పర్లపల్లి శ్రీశైలం** వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని టీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం డిమాండ్ చేశారు. వరంగల్ మాస్టర్ ప్లాన్, తాగునీటి సమస్య పరిష్కారం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన వంటి కీలక అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా వరంగల్‌కు తాగునీరు అందిస్తామని చెప్పిన హామీ నెరవేరలేదని విమర్శించారు.కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు 90% ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేసిన ఆయన, జిల్లాలో ఇసుక అక్రమ రవాణా, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత చేస్తున్న పోరాటాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. **కవితకు క్షమాపణ చెప్పాలి.. లేకపోతే కాంగ్రెస్‌ను వెంటాడుతాం: చిలక ప్రవీణ్** టీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్చార్జి చిలక ప్రవీణ్ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు అనుచితమని ఆరోపించారు. మహిళా నాయకురాలిపై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారితో వెంటనే క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రూ.2 లక్షల రుణమాఫీ సహా ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వర్షాకాలం నేపథ్యంలో వరంగల్ నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, వరద నివారణ చర్యలు, అభివృద్ధి పనులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని పేర్కొన్న చిలక ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని రాజకీయ మర్యాదలు పాటించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు సొల్తి కిషోర్, బోడ అనిల్ నాయక్, ఎలుగేటి రవికుమార్, బండారి సుమన్, లలితా కుమారి,రమాదేవి, ప్రశాంత్, సతీష్ పాల్గొన్నారు.

---

# విద్యాహక్కుల పరిరక్షణకు విద్యార్థుల గళం

**- నేడు 'చలో సచివాలయం'**

**- ప్రభుత్వ విద్య బలోపేతానికి పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి**

**- ఫీజుల దోపిడీకి చెక్ పెట్టి విద్యార్థుల హక్కులను కాపాడాలి**

**ఖమ్మం ప్రతినిధి, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్య అనేది ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కు. ఆ హక్కు అందరికీ సమానంగా అందేలా చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జూన్ 23న మంగళవారం నిర్వహించనున్న "చలో సచివాలయం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ పిలుపునిచ్చారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో బొట్ల సాగర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత విద్యార్థుల విద్యాభ్యాసంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయోగశాలలు, ఇతర అవసరమైన సదుపాయాల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజులు, నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న అధిక ఫీజుల వసూళ్లు విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల హక్కులను రక్షించడం, పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "ప్రభుత్వ విద్యను పరిరక్షించడం అంటే సమాజ భవిష్యత్తును పరిరక్షించినట్టే అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటం కేవలం ఒక వర్గానిదే కాదు, ప్రతి కుటుంబానికి సంబంధించినది" అని బొట్ల సాగర్ పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, సమాన విద్యా అవకాశాల సాధన, ప్రభుత్వ విద్య బలోపేతం లక్ష్యంగా జూన్ 23న నిర్వహించనున్న "చలో సచివాలయం" కార్యక్రమంలో విద్యార్థులు, యువజనులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



---

# పాతపద్ధతిలోనే ఫీజు రియంబర్స్‌మెంట్ అమలు చేయాలి

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం**



**హైదరాబాద్, జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే జీఓ 7ను రద్దు చేసినట్టే చేసి 8,9 జీవోలను తెచ్చి బీసీలకు ఉరితాడు బిగించిందని ఆయన ఆరోపించారు. గత నాలుగేళ్లుగా ఫీజుల బకాయిలు ఇవ్వకుండా ప్రభుత్వం బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు విడుదల చేయకపోతే సీఎం, మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. 14 లక్షల మంది విద్యార్థులకు రావలసిన 7వేల కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని గత రెండు సంవత్సరాలుగా శాంతియుతంగా దీక్షలు, ధర్నాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోడం విచారకరమని అన్నారు.

---

# జన్మదినాన్ని సేవకు అంకితం చేసిన జానీ పాషా

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన జర్నలిస్టులు**

**- సామాజిక బాధ్యత చాటిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు..**

**- సేవా కార్యక్రమాలతో సార్థకమైన వేడుక**





**ఖమ్మం ప్రతినిధి, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జన్మదినం అంటే కేవలం వేడుకలు, కేక్ కటింగ్‌లకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా మరింత సార్థకంగా మార్చవచ్చని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్టు షేక్ జానీ పాషా మరోసారి నిరూపించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన సేవా కార్యక్రమాలు మానవత్వానికి ప్రతీకగా నిలిచాయి. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ పిలుపు మేరకు జర్నలిస్టులు, సంఘ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నవారికి ధైర్యం చెప్పి, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రోగుల ముఖాల్లో కనిపించిన ఆనందం, సంతృప్తి సేవా కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో జరుపుకునే జన్మదిన వేడుకలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, వారి బాధల్లో భాగస్వాములు కావడం మానవత్వానికి నిజమైన నిర్వచనమని పేర్కొన్నారు. జానీ పాషా సేవాభావం, సామాజిక స్పృహ యువతకు, జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు."జన్మదినం అనేది కేవలం వ్యక్తిగత ఆనందానికి మాత్రమే కాదు.. సమాజంలో చిరునవ్వులు పంచే అవకాశంగా కూడా మారాలి" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించామని వారు తెలిపారు. సేవా దృక్పథంతో నిర్వహించిన ఈ కార్యక్రమం జన్మదిన వేడుకలకు కొత్త అర్థాన్ని తీసుకువస్తూ, సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేసిన ఆదర్శప్రాయ కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యురాలు మధుశ్రీ, ప్రముఖ యాంకర్ సిరి, యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు సయ్యద్ అంజద్, కొరకొప్పుల రాంబాబు తదితర జర్నలిస్టు మిత్రులు పాల్గొని జానీ పాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

---

# హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బుర్ర దేవేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం



**పరకాల, జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బుర్ర దేవేందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ముఖ్య అతిథులుగా హాజరై బుర్ర దేవేందర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో దేవేందర్ గౌడ్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రమాణ స్వీకారం అనంతరం బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, టీపీసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు మేళా, ముఖ్యమంత్రి సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి

**- సభ కోసం 25 ఎకరాల సమావేశ స్థలం, పార్కింగ్, స్టాల్స్ ఏర్పాట్లు**

**- జూన్ 28, 29 తేదీల్లో రైతు మేళా, జూన్ 30న ముఖ్యమంత్రి కార్యక్రమం**

**- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సమీకరణకు ప్రత్యేక కార్యాచరణ**

**- ప్రతి 250 మందికి ఒక బాధ్యుడితో త్రాగునీటి పంపిణీ ప్రణాళిక అమలు చేయాలి**

**- డ్యూటీ పాసులు, వాహన పాసుల తుది జాబితాను 48 గంటల ముందే పోలీసులకు అందించాలి:జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**




**ఖమ్మం ప్రతినిధి, జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జూన్ 28, 29 తేదీలలో నిర్వహించే రైతు మేళా, జూన్ 30న మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి కలెక్టర్, చింతకాని మండలంలోని సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమం కోసం భారీ స్థాయిలో సిబ్బందిని వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్, చింతకాని తహసీల్దార్‌లు సభా స్థలాన్ని పూర్తిస్థాయిలో క్లియర్ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సభ నిర్వహణ కోసం మొత్తం 25 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని, అందులో 20 ఎకరాలను బహిరంగ సభకు, 5 ఎకరాలను ప్రదర్శన స్టాల్స్ కోసం కేటాయించాలని సూచించారు. అదనంగా వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జూన్ 28, 29 తేదీలలో రైతు మేళా, జూన్ 30న ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయాలని, రైతులతో చర్చించి వాటి స్థలాన్ని ఖరారు చేయాలని తెలిపారు. వేదికను ఏర్పాటు చేసి సమావేశ లేఅవుట్ రూపొందించాలని ఆదేశించారు. సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక రూట్ మ్యాప్‌లు సిద్ధం చేయాలని, రెండు ప్రాంతాలకు వేర్వేరుగా ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం రోజు సరైన పార్కింగ్, కార్యక్రమ అనంతరం సక్రమంగా తిరిగి పంపించడం వరకు లైజన్ అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాలకు ఆహారం, త్రాగునీటి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. స్టాల్ సిబ్బంది, శిక్షణ సిబ్బంది, విధుల్లో ఉండే ఉద్యోగులకు ప్రత్యేక ఆహార కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం రోజున బస్సుల సమయాలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమం ప్రారంభం, ముగింపు సమయంలో నాణ్యమైన ప్యాకెట్ భోజనం అందించాలని తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ భూమి లెవెలింగ్, అవసరమైన బ్యారికేడింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసుకొని ఈవెంట్ మేనేజ్‌మెంట్ బృందాన్ని ఖరారు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్‌లు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, సభా ప్రాంగణంలో ప్రతి 250 మందికి ఒక బాధ్యుడిని నియమించి నీటి పంపిణీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్టాల్స్, ప్రదర్శన ప్రాంతాల వద్ద కూడా త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రతి వ్యయాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని, అన్ని ఖర్చులు ఆడిట్‌కు లోబడి ఉంటాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రైవేట్ స్థలాలను పూర్తిగా శుభ్రపరిచి యథాతథ స్థితిలో తిరిగి అప్పగించాలని ఆదేశించారు. వేదిక నిర్వహణకు ఆర్డీవోను ఇన్‌చార్జిగా నియమించి పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రాలు పంపించాలని, డీఆర్ఓ జిల్లా స్థాయి ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అన్ని భద్రతా అంశాలను పరిశీలించాలని, సమాచార పౌర సంబంధాల శాఖ ఆడియో, వీడియో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. వేదికపై అతిథులకు అల్పాహారం, భోజన ఏర్పాట్ల కోసం ప్రత్యేక ప్రోటోకాల్ బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన డ్యూటీ పాసులు, వాహన పాసులు సిద్ధం చేసి, ఏ పాస్‌కు ఎక్కడి వరకు ప్రవేశం ఉంటుందో స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. అవసరానికి 10 శాతం అదనపు పాసులు ముద్రించి సిద్ధంగా ఉంచాలని, కార్యక్రమానికి 48 గంటల ముందు తుది జాబితాను ఖరారు చేసి పోలీసు శాఖకు అందించాలని సూచించారు. విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన బ్యాకప్ ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందిని పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమానికి వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గుర్తించిన స్థలాన్ని పూర్తి స్థాయిలో లెవెలింగ్ చేయాలని, పార్కింగ్ ప్రాంతాలకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌తో పాటు మంత్రులు కూడా హెలికాప్టర్ల ద్వారా వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు వేర్వేరు హెలిప్యాడ్ ప్రదేశాలను గుర్తించాలని, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సభా ప్రాంగణానికి వెళ్లే అన్ని రహదారులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాల తొలగింపు, చెట్ల తొలగింపు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. వేదిక సిబ్బంది, బ్యాక్ స్టేజ్ సిబ్బంది విధుల జాబితాలను ప్రత్యేకంగా సిద్ధం చేసి ముందుగానే పోలీసు శాఖకు అందించాలని కమీషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలి

**- తూం గేట్ వాల్ డ్రైనేజీని పునరుద్ధరణ చేయాలి**









**రామడుగు, జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని కాసారపు కుంట వద్ద నిర్మించినటువంటి గేట్ వాల్ నీటిని వదిలే గ్రావిటీ డ్రైనేజీని రైతు కూల్చడమే కాకుండా అందులో నిమ్మ చెట్టు, వరిపొలం సాగు చేసుకుంటూ, డ్రైనేజీకి అడ్డుగా చెరువు మట్టిని అక్రమంగా రాత్రికి రాత్రి తరలించి మూడు మీటర్ల మట్టికట్ట నిర్మించడంతో క్రింద ఉన్న పొలాల రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తారు. గతంలో చెరువు కట్ట వెంబడి బండ్ల బాట కలదని కాలక్రమంలో అట్టిబాట కనుమరుగైందని ఇట్టి బాటగుండా మత్తడి నీరు రైతుల పొలాల వెంబడి వెళ్లేదని ప్రస్తుతం అట్టి నీటికి అడ్డుగా కందకం మరియు మూడు మీటర్ల మట్టి దిబ్బలు పోయడం వల్ల అధిక వర్షాలు కురిస్తే ఆవర్షపు నీటి ఒత్తిడి పెరిగి దిగనున్న రైతులలో ఇసుక మేటలు ఏర్పడి పంట నష్టం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయమై ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లయ్యను వివరణ కోరగా గతంలో ఇరు వర్గాలను పిలిచి హెచ్చరించడం జరిగిందని, మోకా విచారణ జరిపి రైతులకు నష్టం కలుగకుండా గతంలో ఉన్నటువంటి గేట్ వాల్ యొక్క డ్రైనేజీని పునరిద్ధరించడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. అతిత్వరగా పరిష్కారం చూపాలని రైతులు పత్రిక ముఖముగా అధికారులను వేడుకోనుచున్నారు.

## విద్యార్థుల భద్రతపై పట్టించుకోని అధికారులు భయాందోళనలలో విద్యార్థుల తల్లిదండ్రులు..






విషయము: రామడుగు మండలము – గుండి గ్రామము – మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుండి పాఠశాల ఆవరణలో గల ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించుటకై అర్జీ సమర్పించిన దాని గురించి.

సందర్భము: శ్రీయుత ప్రధానోపాధ్యాయులు, గుండి గారి లేఖతేది: 15.04.2024.

మీ విశ్వాసపాత్రుడు

తహశీల్దార్, రామడుగు.

**రామడుగు. జూన్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదివించాలంటేనే విద్యార్థుల తల్లిదండ్రులకు చదువుపై విద్యార్థుల భద్రతపై అనుమానం. డబ్బులు ఉన్నా లేకున్నా అప్పులు చేసైనా ప్రైవేట్ పాఠశాలలో చదివించడానికి మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు. అలాంటి పరిస్థితులలో విద్యార్థుల భద్రతపై పట్టించుకోని అధికారులు ఉపాధ్యాయులు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఏపుగా పెరిగిన వృక్షాలు గాలి వానలకు చెట్లు విరిగిపడి ఏం జరుగుతుందో అన్న భయాందోళనలో తల్లిదండ్రులు ఉన్నారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ 14/04/2024 లో రామడుగు తాసిల్దారు కు చెట్లు తొలగించాలని లెటర్ నెంబర్ బి/288/2024 ద్వారా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు దానిపై స్పందించని అధికారులు. ఏదైనా పాఠశాలలో ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా అని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆదివారం వీచిన గాలివానకు చెట్లు విరిగి పాఠశాల భవనంపై పడడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పాఠశాలలోని చెట్లను తొలగించే దాకా విద్యార్థులను పాఠశాలకు పంపించమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## 27వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో రూ.6.5 లక్షల రూపాయల నిధులతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 27వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో రూ. 6. 5 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న తాగునీటి పైప్‌లైన్ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత ఆధారంగా చేపడుతూ, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ నగర్ ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడేలా ఈ పైప్‌లైన్ పనులు ఉపయోగపడతాయని, పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ బొట్ల శ్యామల కిరణ్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై కొత్తగట్టు వద్ద 'ర్యాంప్' ఏర్పాటుకు లైన్ క్లియర్!

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో వేగవంతమైన పనులు...**





**కొత్తగట్టు జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ – వరంగల్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా, శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద ఇరువైపులా ర్యాంప్ ఏర్పాటు చేయాలని స్థానికులు చేస్తున్న విజ్ఞప్తికి మోక్షం లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాలతో హైవే అధికారులు స్పందించి, పనులుచేపట్టేందుకు సిద్ధమయ్యారు. గతంలో కొత్తగట్టు గ్రామ ప్రజలు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిని కలిసి తమ ప్రాంతంలో రహదారి ఇరువైపులా ర్యాంప్‌ను ఏర్పాటు చేయాలని విన్నవించారు. ర్యాంప్ లేకపోవడం వల్ల స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని వారు వివరించారు. ప్రజల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఇటీవల హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్ కు కొత్తగ ట్టు ప్రాంత సమస్య పరిష్కరించాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రహదారికి ఇరువైపులా ర్యాంప్‌ను ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు, అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, ర్యాంప్ నిర్మాణానికి అవసరమైన చర్యలను ప్రారంభించారు. దీనితో కొత్తగట్టు, చుట్టుపక్కల గ్రామస్తుల రవాణా ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

## మేయర్ల శిక్షణ కార్యక్రమానికి హాజరుకానున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్ జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (NIUM), తెలంగాణ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (CDMA) ఆధ్వర్యంలో 23-06-2026 మంగళవారం నిర్వహించనున్న మేయర్ల శిక్షణ కార్యక్రమానికి కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరుకానున్నారు. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లకు పట్టణాభివృద్ధి, నగర పాలన, ప్రజా సేవల మెరుగుదల, మౌలిక వసతుల ప్రణాళిక, సుస్థిర పట్టణాభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# పుట్ట మధు ఆస్తుల చిట్టా సిద్ధం: రూ.900 కోట్లు

# ఎక్కడివని గజ్జల కాంతం నిలదీత

**• మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు • టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం ఫైర్ • బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయం • రాబోయే రోజుల్లో ప్రజలే బొంద పెడతారన్న గజ్జల కాంతం**

**కరీంనగర్ టౌన్ జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పెద్ద ఎత్తున అక్రమ ఆస్తులు కూడబెట్టారని, ఆయనకు సంబంధించిన పూర్తి ఆస్తుల చిట్టా ప్రస్తుతం తమ ముందు సిద్ధంగా ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్ నగరంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్లతో పాటు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. **రూ.900 కోట్ల ఆస్తులు ఎక్కడివి?** బీఆర్ఎస్ పార్టీ మూడు వేల కోట్లు దోచుకుంటే, మంథని మధుకు తొమ్మిది వందల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయని ఆయన నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్లు లక్షల కోట్లు సంపాదిస్తే, గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేల కోట్లు వెనకేశారని ఆరోపించారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ కాకముందు పుట్ట మధు ఆస్తులు ఎంత, ప్రస్తుతం ఎంత అనే విషయాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పుట్ట మధు ఆస్తులపై విచారణ జరపాలన్నారు. **శ్రీపాద రావు పెట్టిన బిక్షతోనే రాజకీయం** దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాద రావు పెట్టిన రాజకీయ బిక్షతోనే పుట్ట మధు ఈ స్థాయికి వచ్చారని గజ్జల కాంతం గుర్తు చేశారు. ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇంటి గేటు వద్ద నిలబడితే, ఆయన దయతో బిక్షగా జెడ్పీటీసీగా పోటీ చేసే అవకాశం వచ్చిందని, ఆ పాత చరిత్రను ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురించి మాట్లాడే నైతిక అర్హత పుట్ట మధుకు లేదని, పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. **ఇసుక దందా, గంజాయి వ్యాపారం, హత్య కేసుల ఆరోపణ** కేవలం ఒకే ఒక్కసారి ఎమ్మెల్యే అయిన వ్యక్తికి వేల కోట్ల ఆస్తులు ఎలా సాధ్యమని ప్రశ్నించారు.



నియోజకవర్గంలో ఇసుక దందా, గంజాయి వ్యాపారాలు చేస్తూ అక్రమాలకు పాల్పడ్డారని, గతంలో దళిత వ్యక్తిపై దాడులు చేయించడమే కాకుండా, సంచలనం సృష్టించిన అడ్వకేట్ దంపతుల హత్య ఉదంతం వెనుక ఉన్నది నువ్వు కాదా అని పుట్ట మధును నేరుగా ప్రశ్నించారు. గతంలో మంథని మధును చంపి కాలువలో పడేసింది మీ అనుచరులేనని ఆరోపించారు. **కాళేశ్వరం పేరిట భారీ దోపిడీ** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల పాల్జేసిందని, అందులో రూ.3 లక్షల కోట్లను దోచుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట రూ.1.50 లక్షల కోట్ల వ్యయంలో లక్ష కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వేల కోట్ల విలువైన సుమారు 30 వేల ఎకరాల భూములను ఆక్రమించారని మండిపడ్డారు. **బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ఖాయం** రాబోయే రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా బొంద పెడతారని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కాబోతుందంటూ ఆయన ఈ సందర్భంగా రాజకీయ జోస్యం చెప్పారు. పదేళ్ల పాటు దొర కుటుంబాన్ని నమ్మి మోసపోయిన ప్రజలు ఇకపై ఆ పార్టీని మరో పదేళ్లయినా నమ్మే పరిస్థితి లేదని గజ్జల కాంతం వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని, మళ్లీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాను గనుక నోరు తెరిస్తే తట్టుకోలేక ఊరేసుకునే పరిస్థితి వస్తుందని, కాబట్టి మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని పుట్ట మధుకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల అజయ్, కేశవేని రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

---

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎఐఎంఐఎం నాయకులు..

**• మూడు అంశాలపై వినతి**





**కరీంనగర్ టౌన్ జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆల్ ఇండియా మజ్లిస్–ఇ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎంఐఎం మాజీ డిప్యూటీ మేయర్ మహ్మద్ అబ్బాస్ సమీ, మాజీ కార్పొరేటర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, కార్పొరేటర్ మొహ్సిన్ మొహియుద్దీన్, అజర్ దబీర్, యాకూబ్, ఎజాజ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు. మైనారిటీ విద్యార్థులకు మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన సెల్‌ఫోన్ రిపేరింగ్ శిక్షణను అన్ని సౌకర్యాలతో పూర్తి 90 రోజుల పాటు పునఃప్రారంభించాలని, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో అబ్బాయిలకు ప్యాంట్లు, అమ్మాయిలకు శాలువాలు యూనిఫాంగా అందించాలని, కొత్త కలెక్టర్ కార్యాలయంలో ఉర్దూ భాషలో ఉన్న తప్పును సరిదిద్దాలని నాయకులు కలెక్టర్‌ను కోరారు. వినతిపై స్పందించిన కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## అక్రిడేషన్ కార్డుల పేరుతో భారీ వసూళ్లు..?

**రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల దందాపై ఆరోపణలు**

**హైదరాబాద్ జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో జర్నలిస్టు అక్రిడేషన్ కార్డుల పేరుతో భారీ స్థాయిలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తామని హామీ ఇచ్చి ఒక్కో జర్నలిస్టు నుంచి రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో వందలాది మంది జర్నలిస్టుల నుంచి డబ్బులు సేకరించినప్పటికీ ఇప్పటికీ వారికి అక్రిడేషన్ కార్డులు అందలేదని వాపోతున్నారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ ఎడిటర్ పేరు ఈ వ్యవహారంలో ప్రధానంగా వినిపిస్తోంది. కుటుంబ సభ్యుల పేర్లతో పలు పత్రికలను నిర్వహిస్తూ, వాటి ఆధారంగా అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి జర్నలిస్టుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. బాధితుల వాదన ప్రకారం ఈ వసూళ్ల మొత్తం రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఉండవచ్చని చెబుతున్నారు. అక్రిడేషన్ కార్డు జర్నలిస్టుల వృత్తి గుర్తింపుగా పరిగణించబడుతుంది. ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావడం, అధికారిక సమాచారం పొందడం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడం వంటి అంశాల్లో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఈ అవసరాన్ని ఆసరాగా చేసుకుని కొందరు మధ్యవర్తులు, స్వయంఘోషిత మీడియా నిర్వాహకులు అక్రిడేషన్ పేరుతో జర్నలిస్టులను




మోసం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బాధితుల కథనం ప్రకారం, ముందుగా రూ.15 వేల అడ్వాన్స్ తీసుకుని, అక్రిడేషన్ కార్డు వచ్చిన తర్వాత మరో రూ.15 వేలు చెల్లించాలని చెప్పి డబ్బులు సేకరించారు. సుమారు 200 మంది విలేకరుల నుంచి ఈ విధంగా లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సమాచారం. అయితే కార్డులు అందకపోవడంతో ప్రశ్నించిన వారికి సరైన సమాధానాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే పత్రిక బిల్లులు, ఇతర ఖర్చుల పేరుతో విలేకరుల నుంచి నెలవారీ వసూళ్లు జరుగుతున్న నేపథ్యంలో, అక్రిడేషన్ పేరుతో అదనపు డబ్బులు సేకరించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. జర్నలిస్టుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అక్రిడేషన్ ప్రక్రియను వ్యాపారంగా మార్చారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అలాగే సి గ్రేడ్‌లో ఉన్న ఓ పత్రిక తక్కువ కాలంలో ఏ గ్రేడ్‌కు ఎలా చేరిందనే అంశంపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ, ప్రెస్ అకాడమీ, జర్నలిస్టు సంఘాలు వెంటనే స్పందించి ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని సీనియర్ జర్నలిస్టులు కోరుతున్నారు. అక్రిడేషన్ పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై దర్యాప్తు నిర్వహించి, బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని సూచిస్తున్నారు. అలాగే అక్రిడేషన్ దరఖాస్తు, అర్హతలు, ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచితే ఇటువంటి మోసాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జర్నలిస్టుల వృత్తి గౌరవాన్ని కాపాడాల్సిన వ్యవస్థలే మౌనంగా ఉంటే అక్రిడేషన్ దందాలు మరింత విస్తరించే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అక్రిడేషన్ కార్డుల పేరుతో డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకునేది ఎవరు? మోసపోయిన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. గమనిక: పై కథనంలోని ఆరోపణలు బాధితులు మరియు జర్నలిస్టు వర్గాలు చేస్తున్న వాదనల ఆధారంగా రూపొందించబడినవి. సంబంధిత వ్యక్తుల స్పందన లేదా అధికారిక విచారణ ఫలితాలు వెలువడాల్సి ఉంది.

## వికలాంగుల పట్ల మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్

**- నలుగురు వికలాంగులకు రూ.2 లక్షల తక్షణ ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, కరకంబాడి సమీపంలోని బీసీ కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన నలుగురు వికలాంగులకు రూ.2 లక్షల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమ వారం తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో గంప పరశురామయ్య గంప మునెమ్మ దంపతుల సంతానం అయిన గంప చంద్రశేఖర్, గంప రాజేశ్వరి, గంప రవి మరియు అదే కుటుంబానికి చెందిన దేరంగుల వీరభద్ర అను వారు తమ దయనీయ పరిస్థితిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కుటుంబంలో నలుగురు సభ్యులు మానసిక, శారీరక వికలాంగులుగా బాధపడుతున్న నేపథ్యంలో ఆర్థిక సహాయం కావాలని కోరారు. వారి పరిస్థితిని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, తక్షణ సాయంగా రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ ఆర్థిక సహాయం గంప చంద్రశేఖర్, గంప రాజేశ్వరి, గంప రవి, దేరంగుల వీరభద్ర అనే నలుగురు వికలాంగులకు అందించారు. ఈ పరిస్థితిని గుర్తించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మానవతా దృక్పథంతో వెంటనే సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నలుగురు వికలాంగులకు పెన్షన్, సదరం సర్టిఫికెట్ లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు , జనతా సేవా మిత్ర హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు పెన్షన్లు ఇళ్ల స్థలాలు తక్షణం మంజూరు చేయాలి

**ఏపీజేయు రాష్ట్ర అధ్యక్షుడు జాలే వాసుదేవ నాయుడు,ప్రధాన కార్యదర్శి చాలాది పూర్ణచంద్రరావు**

**అమరావతి జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు పెన్షన్లను, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను ఇతర సంక్షేమ కార్యక్రమాలను తక్షణం అమలు చేయాలని ఏపీజేయు రాష్ట్ర అధ్యక్షులు జాలే వాసుదేవ నాయుడు,ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ ) జాతీయ ఉపాధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫర్ ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా (ఎపి జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలాది పూర్ణచంద్రరావు, ఎ పి సి ఆర్ డి ఎ అమరావతి రీజన్ ప్రాంత అధ్యక్షుడు పొక్కులూరి సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు రాయల్ ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అక్రిడిటేషన్ బస్సు పాసులు కలిగిన జర్నలిస్టులకు అధిక చార్జీలను ఆర్టీసీ బస్సుల్లో వసూలు చేస్తున్నారని వారు ఆవేదన చెందారు. కొందరు పాత్రికేయుల ప్రకారం, అధికారిక నిబంధనల ప్రకారం బస్ పాస్ ఉన్న వారికి నిర్దిష్ట జిల్లాల బయట ప్రయాణించినప్పుడు కేవలం ఒకటి బై మూడవ వంతు (1/3) చార్జీ మాత్రమే వసూలు చేయాలి. అయితే ప్రస్తుత పరిస్థితిలో కండక్టర్లు రెండు బై మూడవ వంతు (2/3) చార్జీ వసూలు చేస్తున్నారని పలువురు జర్నలిస్టులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీనికి కారణంగా సాఫ్ట్‌వేర్‌లో కనిపించే చార్జీలు మార్పులకు అవకాశం లేకుండా



ఉండటం అని కండక్టర్లు చెబుతున్నారనీ,మాకు లభించాల్సిన రాయితీకి రెట్టింపు చెల్లించాల్సి వస్తోంది," అని తమ యూనియన్ కి చెందిన సీనియర్ జర్నలిస్టులు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. కండక్టర్లు కూడా తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తూ, టికెట్ యంత్రాల్లో చూపించే చార్జీలు రెండు బై మూడు వంతుగానే ఉన్నాయని చెబుతున్నారు. "వ్యవస్థలోనే లోపం ఉంటే న్యాయం ఎక్కడ దొరుకుతుంది?" కనుక వెంటనే సరి చెయ్యాలనివారు కోరారు. ఇళ్ల స్థలాలు,రిటైర్డ్ జర్నలిస్ట్ పెన్షన్లు, రైల్వే కనెక్షన్ పాస్‌లు,టోల్ ఛార్జీల రద్దు కూడా నెరవేరని హామీలు గానే ఉన్నాయన్నారు. ఒక్క రవాణా రాయితీకే పరిమితం కాకుండా, జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వము దృష్టి పెట్టాలని వారు కోరారు. పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇస్తామని ఏనాడో చేసిన ప్రభుత్వ హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. అలాగే అదనంగా,



కోవిడ్–19 సమయంలో నిలిపివేసిన రైల్వే రాయితీ పాస్‌లు ఇప్పటికీ పునరుద్ధరించలేదు అన్నారు. తేలికపాటి కారణాలతో వాటిని కొనసాగించకపోవడం జర్నలిస్టుల్లో అసంతృప్తిని పెంచుతోందన్నారు. జర్నలిజం ప్రమాదాలతో కూడిన వృత్తిజర్నలిజం ఒక సవాళ్లతో కూడిన, ప్రమాదకరమైన వృత్తి. దీంట్లో ఎక్కువ గంటల పని, ఫీల్డ్‌లో రాత్రనక పగలనక పని, వ్యక్తిగత త్యాగం అవసరం. ముఖ్యంగా చిన్న మీడియా సంస్థల్లో పని చేసే వారికి వేతనాలు తక్కువగా ఉంటాయి. వారికి ప్రభుత్వం చేయూత కల్పించాలి. "జర్నలిస్టులు కేవలం పరిశీలకులు మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి బలమైన స్తంభాలు," అనేది తెలియంది కాదని పూర్ణచంద్ర రావు,సుబ్బా రావు అన్నారు. "వారి సమస్యలను పట్టించుకోకపోవడం "స్వేచ్ఛా పత్రికా వ్యవస్థ"నే బలహీనపరుస్తుంది." పైన పేర్కొన్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చార్జీల లోపాలను సరిచేయాలని, పరిపాలనా మార్పులకు అనుగుణంగా విధానాలను నవీకరించాలని, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కోహ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇస్తాడా..?




స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన టెస్ట్ క్రికెట్ రీఎంట్రీ వార్తలకు పూర్తిగా తెరదించాడు. తన వన్8 బ్రాండ్ షూ లాంచ్ ఈవెంట్‌లో హోస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. టెస్ట్ క్రికెట్‌తో తన పని అయిపోయిందని స్పష్టం చేశాడు. కోహ్లీ తన టెస్ట్ కెరీర్‌లో చేసిన మొత్తం పరుగులు 9,230 కాగా, దానికి గుర్తుగా కొత్త షూ ధరను కూడా రూ. 9,230 గానే నిర్ణయించడం విశేషం. ప్రస్తుతం కోహ్లీ దృష్టి కేవలం వన్డే ఫార్మాట్ పైనే ఉంది. విరాట్ కోహ్లీ .. ప్రపంచ క్రికెట్‌లో పరిచయం అక్కర్లేని పేరు. ఎన్నో రికార్డులు అతడి సొంతం. ఛేజ్ మాస్టర్‌గా పేరుపొందిన విరాట్ కోహ్లీ.. భారత్‌కు ఎన్నో అపురూప విజయాలు అందించాడు. ప్రపంచ క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టాడు. అయితే ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగింపు దశకు వచ్చింది. ఇప్పటికే టీ20, టెస్టులకు గుడ్ బై చెప్పేశాడు కోహ్లీ. కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్ 2027 కోహ్లీ కెరీర్‌లో చివరి ఈవెంట్ అయ్యే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. అయితే ఇటీవల కొన్ని వార్తలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌కే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కింగ్.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకుని మళ్లీ రీఎంట్రీ ఇస్తాడనే వార్తలు వస్తున్నాయి. అభిమానులు కూడా ఈ వార్తలు నిజం కావాలని కోరుకుంటున్నారు. అతడిలో ఇంకా క్రికెట్ ఉందని.. టెస్ట్ క్రికెట్‌కు అతడి అవసరం ఉందని పేర్కొంటున్నారు. అయితే ఇదే విషయంపై ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోహ్లీకి ప్రశ్న ఎదురైంది. దీనికి అతడు తనదైన శైలిలో సమాధానమిచ్చాడు. ఇటీవల కోహ్లీ స్పోర్ట్స్ బ్రాడ్ వన్8 లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఈ బ్రాండ్‌లో ఓ షూ ధర రూ. 9,230గా ఉంది. టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ సాధించిన పరుగులు సైతం 9,230 కావడం గమనార్హం. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ హోస్ట్.. కోహ్లీని ఉద్దేశించి ఓ ప్రశ్న అడిగాడు. "విరాట్ మీరు ఇంకొన్ని రన్స్ చేసి.. ఆ షూ లాభాలు పెంచొచ్చు కదా" అని అడిగాడు. దీనికి కోహ్లీ "నేను తక్కువ ధరకే అమ్మేయడానికి ఇష్టపడతా. మీరు ఏదైతే అడుగుతున్నారో దానితో.. (టెస్ట్ క్రికెట్‌ను ఉద్దేశిస్తూ.. ) నా పని అయిపోయింది. థాంక్యూ" అని విరాట్ కోహ్లీ సమాధానమిచ్చాడు. కోహ్లీ సమాధానంతో అతడు మళ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఆడబోడనే విషయం స్పష్టమైంది. కోహ్లీ.. త్వరలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది.

# బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాలి

## • భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ సూచన



ఆదివారం ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఓటమిపై భారత బ్యాటింగ్ దిగ్గజం మిథాలీ రాజ్ స్పందిస్తూ.. టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఒక చిన్న మార్పు చేయాలని సూచించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను 5వ స్థానానికి బదులుగా 4వ స్థానంలో బ్యాటింగ్‌కు పంపించాలని, అలాగే జెమిమా రోడ్రిగ్స్‌ను 5వ స్థానంలో ఆడించాలని ఆమె ప్రతిపాదించారు. ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే భారత్ గ్రూప్-ఎ పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని, సెమీఫైనల్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకునేదని, కానీ ఈ ఓటమితో ఇకపై టోర్నమెంట్‌లో భారత్‌కు తప్పులు చేసే అవకాశం లేదని మిథాలీ పేర్కొన్నారు. మిథాలీ రాజ్ మాట్లాడుతూ--- "భారత్‌కు ఇది నిరాశాజనకమైన మ్యాచ్. ఈ మ్యాచ్ గెలిచి ఉంటే పట్టికలో అగ్రస్థానంలో నిలిచేవారు. కానీ ఇప్పుడు సెమీస్‌కు చేరాలంటే ఆస్ట్రేలియాపై ఖచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి వచ్చింది. బ్యాటింగ్ ఆర్డర్ పరంగా చూస్తే, హర్మన్‌ప్రీత్ కౌర్ 5వ స్థానంలో అంత లేట్‌గా బ్యాటింగ్‌కు రావడం మనం తరచుగా చూడలేదు. కాబట్టి ఆమె 4వ స్థానంలో, జెమిమా 5వ స్థానంలో వస్తే బాగుంటుంది. జెమిమా గతంలో 5వ స్థానంలో ఆడి చాలా పరుగులు చేసింది. ఆమె క్రీజులోకి వచ్చే సమయానికి స్పిన్నర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది. స్పిన్‌ను ఆడటం జెమిమా బలం. ఆమె క్రీజు వెలుపలికి వచ్చి ఆడటంతో పాటు స్వీప్స్, స్వీప్ షాట్లు బాగా ఆడుతుంది. హర్మన్‌ప్రీత్ ముందుగా వచ్చి, ఆ తర్వాత జెమిమా వస్తే ఆమెకు ఫామ్‌లోకి రావడానికి, మంచి రిథమ్ అందుకోవడానికి సహాయపడుతుంది" అని అన్నారు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 158 పరుగుల పోటీతత్వ స్కోరు సాధించి మ్యాచ్‌పై పట్టు సాధించినట్లే కనిపించింది. అయితే దక్షిణాఫ్రికా బ్యాటర్ మరిజానే కాప్ కేవలం 45 బంతుల్లోనే 81 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి, చివరి ఓవర్లో తన జట్టును గెలిపించింది. ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇది మొదటి ఓటమి. దీంతో నాకౌట్ దశకు వెళ్లే మార్గం క్లిష్టంగా మారింది. మ్యాచ్ ఓడిపోయినప్పటికీ, యువ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి ప్రదర్శనను మిథాలీ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ చరణి ఒకే ఓవర్లో రెండు కీలక వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను 25/2 స్కోరు వద్ద దెబ్బతీసి భారత్‌ను తిరిగి మ్యాచ్‌లోకి తెచ్చింది. శ్రీ చరణి గురించి మిథాలీ మాట్లాడుతూ--- "శ్రీ చరణి త్వరగా నేర్చుకునే ఆటగాడు. ఇంగ్లండ్ వాతావరణంలోనే ఆమె అరంగేట్రం చేసింది కాబట్టి ఇక్కడి పరిస్థితులపై ఆమెకు అవగాహన ఉంది. పిచ్ నుండి స్పిన్నర్లకు పెద్దగా సహకారం లేకపోయినప్పటికీ, ఆమె స్థిరంగా స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేసింది. వేగాన్ని, లెంగ్త్‌ను మారుస్తూ తనకు కావాల్సిన ఫీల్డింగ్‌ను సెట్ చేసుకుంది. రెండో స్పెల్‌లోనూ ఆమె చాలా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులను నియంత్రించింది" అని కొనియాడారు. రెండు క్యాచ్‌లు డ్రాప్ అవ్వడం, కాప్ అద్భుత బ్యాటింగ్ కారణంగా భారత్ మ్యాచ్‌ను కాపాడుకోలేకపోయింది.

# ఫిఫా వరల్డ్‌కప్‌లో చరిత్ర సృష్టించిన ఈజిప్ట్

## - న్యూజిలాండ్‌పై ఈజిప్ట్ 1-3 తేడాతో విజయం



2026 ఫిఫా వరల్డ్‌కప్‌లో ఈజిప్ట్ చరిత్ర సృష్టించింది. వరల్డ్‌కప్‌లోనే తొలి విజయం నమోదు చేసింది. తాజాగా గ్రూప్ జీలో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈజిప్ట్ 1-3 తేడాతో విజయం సాధించింది. ఫలితంగా ఫిఫా హిస్టరీలోనే తొలిసారి గెలుపు రుచి చూసింది. దీంతో ఈజిప్ట్ అభిమానుల సంబరాలకు హద్దుల్లేకుండా పోయాయి. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో ఈజిప్ట్ 1934లో ఎంట్రీ ఇచ్చింది. అప్పట్నుంచి 92 ఏళ్లు గడిచినా ఈ మ్యాచ్‌కు ముందు ఒక్క విజయం కూడాసాధించలేదు. కానీ తాజా మ్యాచ్‌లో జికో, సలాహ్, ట్రెజెగెట్ అద్భుతమైన రీతిలో గోల్స్ సాధించడంతో ఫిఫాలో తొలి విజయం అందుకోగలిగింది. ఇది ఈజిప్ట్ ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోనుంది! వాంకోవర్‌లోని దీజ ప్లేస్ గ్రౌండ్‌లో న్యూజిలాండ్‌ను ఈజిప్ట్ ఢీ కొట్టింది. అయితే ఈజిప్ట్ కంటే మెరుగైన న్యూజిలాండ్ జట్టు ఆటను దూకుడుగానే ప్రారంభించింది. ఆరంభంలోనే కివీస్ ప్లేయర్లు సర్‌ప్రీత్ సింగ్, ఎలిజా జస్ట్ గోల్స్ చేసేందుకు ప్రయత్నించినా ఈజిప్ట్ అడ్డుకుంది. అయితే 15వ నిమిషంలో కార్నర్ నుంచి వచ్చిన బంతిని ఫిన్ సుర్మాన్ బుల్లెట్ వేగంతో గోల్ చేసి న్యూజిలాండ్‌ను ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. దీనికి ఈజిప్ట్ కూడా గట్టిగానే బదులిచ్చింది. స్కోరును సమం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. అయితే ఫస్టాఫ్ ముగిసే ముగింట సలాహ్, ఇమామ్ అషూర్ ఇద్దరూ గోల్ చేసేందుకు దగ్గరగా వచ్చారు. కానీ న్యూజిలాండ్ అడ్డుకోవడంతో 1-0తో ఈజిప్ట్ వెనుజంలో తొలి భాగం ముగించింది. అయితే సెంకడ్ హాఫ్‌లో ఈజిప్ట్ అద్భుతంగా పోరాడింది. ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే న్యూజిలాండ్ మరో గోల్‌కు దగ్గరగా వెళ్లింది. కాలమ్ మెక్‌కోవాట్ తలతో కొట్టిన బంతిని, ఈజిప్ట్ గోల్ కీపర్ మోస్తఫా షోబీర్ అద్భుతంగా ఆడ్డుకున్నాడు. అనంతరం ఈజిప్ట్ ఆటగాడు జీకో ఫ్రీ హెడర్ (58వ నిమిషం) గోల్ కొట్టి స్కోర్లను సమం చేశాడు. ఆ తర్వాత తొమ్మిది నిమిషాలకే సలాహ్ (67వ ని) బంతిని నెట్‌లోకి పంపించి ఈజిప్ట్‌కు ఆధిక్యం అందించాడు. దీంతో ఈజిప్ట్ సంబరాల్లో మునిగిపోయింది. ఈ లీడ్‌ను అలాగే కాపాడుకుంటూ ఈజిప్ట్ మ్యాచ్ ఎండింగ్ దాకా తీసుకెళ్లింది. ఆట ముగియడానికి ఎనిమిది నిమిషాలు ఉండగా ఈజిప్ట్ తరఫున ట్రెజెగెట్ (82 వ ని) మూడో గోల్ చేసి విజయాన్ని జట్టుకు విజయం ఖరారు చేశాడు. దీంతో ఈజిప్ట్ సంబరాల్లో మునిగిపోయింది. తాజా విజయంతో ఈజిప్ట్ గ్రూప్ జీ పాయింట్ల పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో నాకౌట్ దశకు చేరువైంది. రెండు మ్యాచ్‌ల్లో ఒక డ్రా, ఒక గెలుపుతో ఈజిప్ట్ ఖాతాలో ప్రస్తుతం నాలుగు పాయింట్లు ఉన్నాయి. మరోవైపు ఈ ఓటమితో నాలుగో స్థానంలో (1 పాయింట్) ఉంది. ఇరాన్ రెండో (2 పాయింట్లు), బెల్జియం (2 పాయింట్లు)మూడో ప్లేస్‌లో ఉన్నాయి. అలాగే సోమవారం జరిగిన ఉరుగ్వే- కేప్ వెర్డే మ్యాచ్ 2-2తో డ్రాగా ముగిసింది. ఈ ఫిఫాలో తొలిసారి ఆడుతున్న కేప్ వెర్డే వరుసగా రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ప్రదర్శనతో ఆశ్చర్యానికి గురిచేసింది. గత వారం టోర్నమెంట్ ఫేవరెట్ స్పెయిన్‌కు షాకిచ్చిన ఈ పసికూన, తాజాగా రెండుసార్లు ప్రపంచ కప్ విజేత ఉరుగ్వేపై కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. ఫస్టాఫ్‌లో ఉరుగ్వే రెండు గోల్స్, కేప్ వెర్డే ఒక గోల్ సాధించాయి. ఆ జట్టు తరఫున అరావ్జో (44వ), అగస్టిన్ కానోబియో (45о6 వ) నిమిషంలో, కేప్ వెర్డే (21 వ) గోల్స్ సాధించారు. దీంతో తొలి అర్ధ భాగం లో ఉరుగ్వే 2-1తో లీడ్‌లో నిలిచింది. సెకండాఫ్‌లో కేప్ వెర్డే పుంజుకున్న తీరు అద్భుతం. ఆ జట్టు హీలియో వరేలా (61 వ) నిమిషంలో గోల్ సాధించి స్కోర్లను సమం చేసింది. ఆ తర్వాత ఏ జట్టు గోల్ చేయకపోవడంతో మ్యాచ్ డ్రా అయ్యింది. ఈ మ్యాచ్‌కు ముందు జరిగిన బెల్జియం- ఇరాన్ గేమ్ 0-0 తో డ్రా అయ్యింది.



# నెయ్‌మార్ రీఎంట్రీ ఖాయం..!

ఫిఫా వరల్డ్ కప్ 2026 లో సరికొత్త డ్రామా స్టార్ట్ అయింది. బ్రెజిల్ సూపర్‌స్టార్ నెయ్‌మార్ జూనియర్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించే ఒక బిగ్ అప్‌డేట్ . నార్త్ అమెరికాలో జరుగుతున్న ఈ మెగా టోర్నమెంట్‌లో కాఫ్ ఇంజరీ వల్ల ఫస్ట్ రెండు గ్రూప్ మ్యాచులకు దూరమైన నెయ్‌మార్, ఇప్పుడు కంప్లీట్ ఫిట్‌నెస్ సాధించి గ్రౌండ్ లోకి అడుగుపెట్టాడు. ఆదివారం తను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్న పిక్చర్స్ ను ఎక్స్ లో షేర్ చేస్తూ.. "థాంక్యూ గాడ్, నేను చాలా హ్యాపీగా ఉన్నా!!" అంటూ ఎమోషనల్ క్యాప్షన్ పెట్టాడు. స్కాట్లాండ్‌తో బుధవారం జరగబోయే డిసైడింగ్ గ్రూప్-జ మ్యాచ్ లో నెయ్‌మార్ ఆడటం దాదాపు ఖాయమనే హింట్ ఈ పోస్ట్ ద్వారా క్లియర్ గా అర్థమవుతోంది. నెయ్‌మార్ లేనప్పటికీ బ్రెజిల్ టీమ్ ఫస్ట్ మ్యాచ్ లో మొరాకోతో 1-1 తో డ్రా చేసుకుని, ఆ తర్వాత హైతీని 3-0 తో ఓడించి గ్రూప్-జ లో టాప్ పొజిషన్ కు చేరింది.

# క్రికెట్ ఇప్పుడు వ్యాపారమైంది..

## • క్రిస్ గేల్‌కు కీరన్ పోలార్డ్ క్షమాపణలు




వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్, యూనివర్స్ బాస్ క్రిస్ గేల్‌కు ఆ జట్టు మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పోలార్డ్ క్షమాపణలు చెప్పాడు. క్రిస్ గేల్‌కు చెందిన 12 ఏళ్ల అరుదైన రికార్డ్‌ను కీరన్ పోలార్డ్ తాజాగా బద్దలు కొట్టాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ వరల్డ్ రికార్డ్‌తో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్‌కు కీరన్ పోలార్డ్ క్షమాపణలు తెలియజేశాడు. అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ 2026 సిరీస్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ తరఫున ఆడిన పొలార్డ్ 56 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో 81 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద.. క్రిస్ గేల్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను అధిగమించాడు. 39 ఏళ్ల పొలార్డ్ ఇప్పటి వరకు 736 టీ20 మ్యాచ్‌లు ఆడి..14582 పరుగులు చేశాడు. 14,562 పరగులతో గేల్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ చారిత్రాత్మక రికార్డ్ అనంతరం మాట్లాడిన పోలార్డ్.. ఆసక్తిర వ్యాఖ్యలు చేశాడు. 'మేం ఎల్లప్పుడూ ఆదర్శంగా భావించే క్రిస్ గేల్ రికార్డ్‌ను బద్దలు కొట్టడం చాలా ప్రత్యేకమైనది. యూనివర్స్ బాస్.. నన్ను క్షమించండి. మనమిద్దం ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నాం. ఆరు లేదా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. చాలా మంది అప్‌ది ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయాలనుకుంటారు. ఎవరో ఒకరు లోయర్ ఆర్డర్‌లో వచ్చి మ్యాచ్‌ను ముగించే కష్టమైన పనిని చేయాల్సి ఉంటుంది. నేను ఆ బాధ్యతనను సవాల్‌గా స్వీకరించాను. టెక్నాలజీలానే క్రికెట్ కూడా మారుతోంది. క్రికెట్ ఇప్పుడు కేవలం ఒక ఆట మాత్రమే కాదు. అదొక వ్యాపారం. మమ్మల్ని విమర్శించిన వారందరూ ఇప్పుడు మౌనంగా మా విజయాలను ఆస్వాదిస్తారని ఆశిస్తున్నా'అని కీరన్ పోలార్డ్ చెప్పుకొచ్చాడు. పొలార్డ్, గేల్, బ్రావో వంటి ఆటగాళ్లు అంతర్జాతీయ మ్యాచ్‌ల కంటే ఫ్రాంచైజీ లీగ్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారని పలువురు మాజీ క్రికెటర్లు వారిపై అప్పట్లో విమర్శలు గుప్పించారు.

# నా గురించి జనాలకు తెలియదు: వైభవ్ సూర్యవంశీ





తాను 50 ఓవర్ల క్రికెట్‌ను చాలా ఆడానని, ఆ విషయం జనాలకు తెలియదని టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అన్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైనా తనపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశాడు. శ్రీలంక గడ్డపై ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 11 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించి ప్రపంచ రికార్డ్‌ను నమోదు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఇదే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ . శ్రీలంక ఆటగాడు కుశాల్య వీర రత్నే(12 బంతులు) 20 ఏళ్ల ముందు నెలకొల్పిన రికార్డ్‌ను వైభవ్ తాజా ఇన్నింగ్స్‌తో బద్దలు కొట్టాడు. ఈ సంచలన ప్రదర్శనతో భారత్-ఏ 66 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్-ఏ విజయంలో కీలక పాత్ర పోషించిన వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మాట్లాడిన వైభవ్ సూర్యవంశీ తనపై వచ్చిన విమర్శలపై స్పందించాడు. అలాగే ఈ సిరీస్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నట్లు వెల్లడించాడు. 'రికార్డ్ గురించి నాకు తెలియదు. దాని గురించి ఆలోచించ లేదు. నా ప్రణాళికలను మాత్రమే అమలు చేశా. తొలి 10 ఓవర్లలో ఎలా ఆడాలనుకున్నానో అదే చేసి చూపించా. నాపై ఎలాంటి ఒత్తిడి లేదు. ఈ సిరీస్ ఆరంభంలో నేను అనుకున్న విధంగా ఆడలేదు. కోచ్‌లతో మాట్లాడి.. రిథమ్‌ను అందుకొన్నా. నా తప్పిదాలను సరిదిద్దుకున్నా. నేను 50 ఓవర్ల క్రికెట్ చాలా ఆడా. ఆ విషయం ప్రజలకు తెలియదు. విభిన్న పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను తీసుకోవడం ఇష్టపడతా. ఇప్పుడు ఫైనల్లో మంచి ఇన్నింగ్స్ ఆడటం బాగుంది.'అని వైభవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 377 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 94) తృటిలో శతకం చేజారగా.. తిలక్ వర్మ(90 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 67) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. శ్రీలంక-ఏ బౌలర్లలో మహమ్మద్ షిరాజ్, సహన్ అరాచిగే, దులజ్ సముదితా తలో వికెట్ తీయగా.. కుగతాస్ మతులన్, రవిందు ఫెర్నాండో, వానుజ సాహన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం శ్రీలంక-ఏ 47.1 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. భారత్-ఏ బౌలర్లలో యశ్ ఠాకూర్(3/45), విప్రజ్ నిగమ్(3/60) మూడేసి వికెట్లు తీయగా.. అశోక్ శర్మ,తిలక్ వర్మ చెరో వికెట్ తీసారు. అనుకూల్ రాయ్(2/42) రెండు వికెట్లు దక్కాయి.

# నా కెరీర్‌కు థియేటరే పునాది.. : విజయ్ దేవరకొండ

ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన నటన ప్రస్థానం గురించి, కెరీర్ తొలినాళ్లలోని అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటనపై తనలో ఆసక్తిని పెంచడంలో, తనను తాను నటుడిగా తీర్చిదిద్దుకోవడంలో థియేటర్ (రంగస్థలం) కీలక పాత్ర పోషించిందని ఆయన వెల్లడించారు. తన కెరీర్‌కు థియేటర్ అనుభవమే బలమైన పునాది వేసిందని స్పష్టం చేశారు.

తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ మాట్లాడుతూ.. "కెరీర్ ప్రారంభంలో ఫలానా ప్రాజెక్ట్ చేయాలని ఎంచుకునే అవకాశం నాకు లేదు. ఏ పని దొరికినా, ఏ వేదిక దొరికినా దాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తపన మాత్రమే ఉండేది. నా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, నా ప్రతిభను ప్రజలకు చూపించడానికి ఏదో ఒక అవకాశం కావాలి అనుకునేవాడిని" అని వివరించారు.

చిన్న వయసులోనే తనలోని శక్తిని సరైన మార్గంలో పెట్టేందుకు రంగస్థలం ఎంతగానో దోహదపడిందని విజయ్ తెలిపారు. నటుడిగా, వ్యక్తిగా తనను తీర్చిదిద్దడంలో థియేటర్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. థియేటర్ మనలోని బంధనాలను తెంచి, మనకు స్వేచ్ఛను ఇస్తుందని, నటుడిగా పూర్తిగా విముక్తి కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక, విజయ్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తన భార్య, నటి రష్మిక మందన్నతో కలిసి 'రణబాలి' అనే పీరియాడిక్ డ్రామాలో నటిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న మూడో చిత్రమిది. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. 1850ల నాటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కని, బ్రిటిష్ వారు తప్పుగా చిత్రీకరించారని ఆరోపణలున్న కొన్ని ఘటనలను ఈ సినిమా వెలుగులోకి తీసుకురానుందని సమాచారం. ఈ చిత్రంతో పాటు 'రౌడీ జనార్దన', 'ఎఐ × శౌర్యువ్ (వర్కింగ్ టైటిల్)' అనే మరో రెండు ప్రాజెక్టులు కూడా విజయ్ చేతిలో ఉన్నాయి.



# బాలకృష్ణ- కొరటాల కాంబో

## 25న షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం





బాలకృష్ణ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఎన్‌బికె 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్ హాజరు కానున్నారు. మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. 'అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది' అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

---------------




# ప్రేక్షకుల దృక్కోణం మారింది

## అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్

సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.

# చీరకట్టులో కూడా గ్లామర్ కి సరికొత్త నిర్వచనం..



సినిమా తెరపై అందాలు ఆరబోయడంలో తన తర్వాతే ఎవరైనా అనే రేంజ్ లో గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 1996 ఆగస్టు 5 కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లాలోని తుమకూరులో జన్మించింది. అక్కడే బిషప్ సార్గెంట్ స్కూల్లో స్కూల్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె.. ఆ తర్వాత జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ ఇన్ కోసం బెంగళూరుకి వెళ్ళింది. ఫ్రీ స్టైల్ , బెల్లీ, వెస్ట్రన్ తో సహా వివిధ నృత్య రూపాలలో శిక్షణ కూడా అందుకున్న ఈమె.. క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగళూరు పోటీ కోసం ఆడిషన్ కూడా చేయబడింది. అంతేకాదు 2014లో మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీలలో రన్నరప్ గా నిలిచి అందరిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ పోటీలలో రన్నరప్ గా నిలిచిన తరువాతే దర్శకుడు మహేష్ బాబు ఈమెను గుర్తించి.. ఈమెకు సినిమాలలో అవకాశాన్ని కల్పించారు. అలా 2016 లో వచ్చిన క్రేజీ బాయ్ అనే చిత్రం ద్వారా కన్నడ సినీ పరిశ్రమకు పరిచయం అయింది. 2016 నుండి సుమారుగా 2022 వరకు కన్నడలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఆషిక తొలిసారి పట్టతు అరసన్ అనే తమిళ చిత్రం ద్వారా తన నటన జీవితాన్ని విస్తరించుకుంది. తెలుగులో 2023లో కళ్యాణ్ రామ్ హీరోగా, రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో వచ్చిన అమిగోస్ అనే చిత్రం ద్వారా తొలిసారి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇక ఈ సినిమా తర్వాత నాగార్జున, అల్లరి నరేష్ , రాజ్ తరుణ్ కలయికలో వచ్చిన నా సామిరంగా అనే సినిమాలో వరమహాలక్ష్మి అలియాస్ వరాలు పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ రెండు తెలుగు చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఈ ఏడాది భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో గ్లామర్ డోస్ దట్టించి మరీ నటించింది. ఇక ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంటుంది అనుకున్నారు.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ్ భేటీ

## కూతురు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం



దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఇటీవల ఏపీ ప్రభుత్వం మెహర్ రమేశ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మెహర్ రమేశ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనిల్ రావిపూడి మూవీలో ఛాన్స్ అంటూ ప్రకటనలు

## అవన్నీ ఫేక్..నమ్మొద్దంటూ ప్రకటన విడుదల




ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో క్రేజ్ ఉన్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన మూవీలో నటించేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతారు. దీన్నే అదనుగా తీసుకుని కొంతమంది సరికొత్త మోసానికి తెరలేపారు. ఈ విషయం కాస్తా చిత్ర నిర్మాణ సంస్థ దృష్టికి వెళ్లడంతో అవన్నీ ఫేక్ అంటూ ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్నది. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈ మూవీ మొదలైంది. అంతేకాదు, 'రాయల సీమ నేపథ్యం' అంటూ ప్రచారాన్ని కూడా అనిల్ రావిపూడి వినూత్నంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఇందులో నటించే అవకాశం ఇప్పిస్తామంటూ కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటనలు ఇవ్వడం మొదలు పెట్టారు. దీంతో అవన్నీ ఫేక్ అంటూ నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ తెలిపింది. మా సినిమా పేరుతో ఒక నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కాస్టింగ్ కాల్‌కు, మా చిత్ర బృందానికి ఎలాంటి సంబంధం లేదు. దయచేసి అలాంటి మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దు. మా సినిమా తరఫున కాస్టింగ్ పేరుతో సంప్రదిస్తున్న వ్యక్తులకు మీ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పత్రాలు లేదా డబ్బు ఇవ్వవద్దని విజ్ఞప్తి. మా చిత్రానికి సంబంధించిన ఏవైనా అధికారిక కాస్టింగ్ ప్రకటనలు ఉంటే, అవి కేవలం మా అధికారిక, ధ్రువీకరించిన సోషల్ మీడియా ఖాతాల ద్వారానే ప్రకటిస్తాం. జాగ్రత్తగా ఉండండి. మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు.

-------